## తాగునీటి సమస్య రావొద్దు

■ అల్లాదుర్గం, డిసెంబర్ 22 : మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. అల్లాదుర్గం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పౌష్టికాహారం పంపిణీలో గోప్యం పాటిస్తున్నారని సీతానగర్ సర్పంచ్ లక్ష్మయ్య ఫిర్యాదు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసే అధికారం సర్పంచ్‌లకు ఉందన్నారు. సమావేశంలో ఎంపీడీవో శంకర్, దక్షిణ మధ్య రైల్వేబోర్డు సభ్యుడు కాశీనాథ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యవసాయంపై శిక్షణ

■ రామాయంపేట, డిసెంబర్ 22 : విద్యార్థులకు వ్యవసాయంలో సాంకేతికపరమైన శిక్షణ ఇస్తున్నామని ఏవో రాజ్‌నారాయణ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కోమటిపల్లి వద్ద విద్యార్థులకు పంటలు, పంటల సాగు పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, యంత్రాల వియోగంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వవ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని కోరారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

■ తూప్రాన్, డిసెంబర్ 22 : మున్సిపాలిటీలోని పోతరాజ్‌పల్లికి చెందిన సంపంగి వెంకటేశ్(35) గురువారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మృతుడు వెంకటేశ్‌కు ఇద్దరు భార్యలు. కుటుంబ సమస్యలతో భార్యలు తల్లిగారిండ్లకు వెళ్లిపోయారు. ఒంటరిగా ఉంటున్న వెంకటేశ్ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంటిలో చీరతో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి సోదరుడు సంపంగి కుమారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.

## చెట్టును ఢీకొన్న బైక్.. వ్యక్తి మృతి

■ నర్సాపూర్, డిసెంబర్ 22 : బర్రెను తప్పించబోయి చెట్టుకు బైక్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన నాగరాజు, ప్రశాంత్ శుక్రవారం బైక్‌పై నర్సాపూర్ పట్టణానికి వచ్చారు. తిరిగికి పిల్లుట్ల గ్రామానికి వెళ్తున్న క్రమంలో నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న బర్రెను తప్పించబోయి చెట్టును ఢీకొట్టారు. ప్రమాదంలో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందగా, ప్రశాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. నాగరాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## హత్య కేసులో ఇద్దరికి రిమాండ్

■ చిన్నశంకరంపేట, డిసెంబర్ 22 : హత్య కేసులో ఇద్దరిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు రామాయంపేట సీఐ లక్ష్మీబాబు తెలిపారు. చిన్నశంకరంపేట మండలం శాలిపేటకు చెందిన ఉప సర్పంచ్ ముంద్రాతి ఆంజనేయులు అన్న సత్యనారాయణ మధ్య గొడవలు ఉన్నాయి. ఈ నెల 20న పొలం వద్ద జరిగిన ఘర్షణలో ఆంజనేయులును సత్యనారాయణ అల్లుడు భానుతో కలిసి దాడి చేసి, చంపారు. మృతుడి భార్య ఫిర్యాదుతో ఎస్సై నారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న సత్యనారాయణ, భానును శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని రామాయంపేట సీఐ లక్ష్మీబాబు తెలిపారు.



చేగుంట పాఠశాలలో నమూనాలను పరిశీలిస్తున్న డీఈవో రాధాకిషన్



చిలిపిచెడ్ : చండూర్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర నమూనాల ప్రదర్శన

# గణితంతోనే భవిష్యత్

■ విద్యార్థులు గణితంపై దృష్టిపెట్టాలి
■ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి
■ జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్
■ జిల్లావ్యాప్తంగా గణితశాస్త్ర దినోత్సవం
■ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభాపోటీలు

విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ. ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. పాఠశాలల్లో విద్యార్థులు గణితశాస్త్ర నమూనాలను ప్రదర్శించారు. చేగుంటలో జరిగిన కార్యక్రమంలో డీఈవో పాల్గొని విద్యార్థులు తయారు చేసిన గణిత, సైన్స్ నమూనాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరీ అధికారి సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు గణితశాస్త్రంపై పట్టు సాధించాలన్నారు. గణితశాస్త్ర వికాసంతోనే మానవాభివృద్ధి సాధ్యమని, నూతన సాంకేతిక ఆవిష్కరణలు గణితశాస్త్రం ఆధారంగా కనుగొన్నారని వివరించారు. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని డీఈవో రాధాకిషన్ సూచించారు.

- మెదక్ జిల్లా నెట్‌వర్క్, డిసెంబర్ 22



చేగుంట :పోలంపల్లి పాఠశాలలో



రామాయంపేట : గురుకుల పాఠశాలలో..



మెదక్ రూరల్ : రాజ్‌పల్లిలో గణితశాస్త్ర ప్రదర్శన



నర్సాపూర్ : కాగజ్ మద్దూర్ ప్రభుత్వ పాఠశాలలో



చిన్నశంకరంపేటలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



పెద్దశంకరంపేటలో ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

# వినియోగదారుల హక్కులను కాపాడాలి

మెదక్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ) : వినియోగదారుల హక్కులను కాపాడాలని అధికారులకు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. పౌరసరఫరాలశాఖ కార్యాలయంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు హక్కులను కాపాడడానికి 2019లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూ పొందించారన్నారు. ఆన్‌లైన్‌లో రాయితీలు, ప్రకటనలు చూసి మోసపోవొద్దని, మోసపురిత ప్రకటనలను న మ్మొద్దన్నారు. డిజిటల్ పేమెంట్, మొబైల్ యాప్ చెల్లింపుల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. మోసానికి గురైతే జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రంలో ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్, అధికారులు బ్రహ్మారావు, సుధాకర్, మొగులయ్య, డాకూరి వెంకటేశం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

# వెంచర్ల ఏర్పాటుపై విచారణ



మాట్లాడుతున్న ఎంపీడీవో సీతారావమ్మ

■ రేగోడ్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల డిమాండ్
■ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి
■ ఎంపీపీ సరోజన, జడ్పీటీసీ యాదగిరి

రేగోడ్, డిసెంబర్ 22 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఎంపీపీ సరోజన అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఫిర్యాదు చేశారు. మా ఊరి పాఠశాలకు ఉపాధ్యాయులు రావడం లేదని పోచారం సర్పంచ్ సునీల్ ఫిర్యాదు చేశారు. టీచర్లు రెండేండ్లుగా సెలవుపై వెళ్లారని, డిప్యుటేషన్‌పై టీచర్లను పంపిస్తున్నట్లు ఎంఐఎస్ శ్వేత తెలిపారు. రైతుబంధు సాయం రాలేదని కొత్వాల్‌పల్లి సర్పంచ్ రవీందర్ ఫిర్యాదు చేశారు. ఎకరం లోపు పొలం ఉన్నవారికి పెట్టుబడి సాయం వచ్చినట్లు ఏఈవో సునీల్‌కుమార్ సమాధానం ఇచ్చారు. వైద్యాధికారి శ్వేత మాట్లాడుతూ.. ప్రజలు కరోనా నివారణ చర్చలు తీసుకోవాలన్నారు. జేఎన్-1 వేరియంట్ లక్షణాలను వివరించారు. జ్వరం, దగ్గు, ముక్కు కారడం, శరీరం సత్తువ కోల్పోవడం తదితర లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ దవాఖానలో పరీక్షలు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో అక్రమంగా వెంచర్లు వేస్తున్నారని ప్రజాప్రతినిధులు ఆర్ఐ ఫిరోజ్‌కు ఫిర్యాదు చేశారు. వెంచర్ల ఏర్పాటుపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఏఈ ఎండీ యాసిన్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి, బోరు కరెంట్ బిల్లులను చెల్లించాలన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని కొనసాగించాలని ఇటిక్యాల(ఆర్) సర్పంచ్ రమేశ్ కోరారు. ఉపాధి పనుల తనిఖీపై సమాచారం ఇవ్వనందుకు ఏపీఎం జగన్ క్షమాపణలు తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ యాదగిరి, వైస్ ఎంపీపీ వినీలా వీరప్ప, ఎంపీడీవో సీతారావమ్మ, ఎంపీటీసీ నర్సింహులు, సర్పంచ్‌లు పూలమ్మ, నిర్మల పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి




మాట్లాడుతున్న ఎంపీపీ మంజులాకాశీనాథ్

■ కరోనా నియంత్రణ చర్యలు చేపట్టాలి
■ అభివృద్ధి పనులను త్వరగా చేయాలి
■ కొల్చారం ఎంపీపీ మంజులాకాశీనాథ్

కొల్చారం, డిసెంబర్ 22 : కరోనా నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఎంపీపీ మంజుల సూచించారు. కొల్చారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఎనగండ్ల, రాంపూర్ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను సర్పంచ్‌లు వీరారెడ్డి, రాంరెడ్డి విద్యుత్‌శాఖ ఏఈ హైమద్ అలీకి ఫిర్యాదు చేశారు. పలు గ్రామాల్లో తాగునీరు రావడం లేదని ఏఈ శ్రీకాంత్‌పై సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎంపీపీ మంజులాకాశీనాథ్, రంగంపేట సర్పంచ్ సుజాతారమేశ్ వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్‌శాఖ ద్వారా కొల్చారం మండలానికి 111 పనుల మంజూరు కాగా, 95 పనులు పూర్తయినట్లు, అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని పీఆర్ఏఈ ఇర్ఫాన్ హుస్సేన్ తెలిపారు. రు. అధికారులు, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పని చేసి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ సూచించారు. నీటిపారుదల పనులు చేపట్టిన సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించాలని ఏఈ మహేశ్‌కు సూచించారు. సమావేశంలో ఎంపీడీవో గణేశ్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ మల్లారెడ్డి, సర్పంచ్‌లు కిష్టయ్య, సుజాత, మాధవీశ్రీశైలం, వీరారెడ్డి, రాంరెడ్డి, ఎంపీటీసీలు భాగ్యలక్ష్మిసిద్ధిరాములు, మమతాయాదగిరి, అరుణాకృష్ణాగౌడ్, కవిత, డాక్లర్లు రమేశ్, హర్షిత, ఆర్ఐ ప్రభాకర్, ఏవో శ్వేత, ఏపీఎం సుసిల్వ, ఎంఐఎస్ సంపత్, విఠల్‌నాయక్ పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద బందోబస్తు

మెదక్ అర్బన్, డిసెంబర్ 22 : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మెదక్ పట్టణంలో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సీఐ వెంకటేశం శుక్రవారం ఒక ప్రటనలో తెలిపిపారు. మెదక్ పట్టణంలోని వేంకటేశ్వర, కోదండ రామాలయంలో ఉదయం 4 గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సీఐ వెంకటేశం తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.